# ప్రతిరేయీ రావాలా.. తొలిరేయీ కావాలా..

**చిత్రం: అనుబంధం (1984)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: ??**

**సంగీతం: చక్రవర్తి**

---

**పల్లవి:**

ఆ అహహాహాహ్.. అహ.. ఉహు

ఆహాహ్ హహహాహ్..

ప్రతిరేయీ రావాలా..ఆ ఆ ఆ

తొలిరేయీ కావాలా.. ఆ ఆ ఆ

సన్నజాజి పొదరింట సన్న సన్నని వెన్నెలంత..

మనమీద వాలాలా?? మల్లెలై పోవాలా??

మనమీద వాలాలా?? మల్లెలై పోవాలా??

ప్రతిరేయీ రావాలా..ఆ ఆ ఆ

తొలిరేయీ కావాలా.. ఆ ఆ ఆ

అలిగేటి పడకింట అల్లుకున్న వెన్నెలంత..

మనమీద వాలాలా?? మల్లెలై పోవాలా??

మనమీద వాలాలా?? మల్లెలై పోవాలా??

**చరణం 1:**

అలిగే అందాలు చూసి కవ్వించనా??
తొలిగే బీరాలు చూసి నవ్వించనా??

మనసు పడుచైన మీకు మతి చెప్పలా??
మతి మీతో పాటు పోయి శృతి తప్పనా??

మళ్ళీ తొలిరేయి మొగ్గు చూపించనా??
మళ్ళీ తొలినాటి సిగ్గు మొలిపించనా??

చిలిపి శ్రీవారికింత వలపాయెనా??
చిలిపి శ్రీవారికింత వలపాయెనా??
మళ్ళీ శ్రీమతి మీద మనసాయెనా??

ప్రతిరేయీ రావాలా..ఆ ఆ ఆ
తొలిరేయీ కావాలా.. ఆ ఆ ఆ

సన్నజాజి పొదరింట సన్న సన్నని వెన్నెలంత..
మనమీద వాలాలా?? మల్లెలై పోవాలా??
మనమీద వాలాలా?? మల్లెలై పోవాలా??

**చరణం 2:**

ఇన్నాళ్ళు లేని వయసు ఇపుడొచ్చెనా??
ఇంట్లో ఇల్లాలు నేడు గురుతొచ్చెనా??

మనసే కొన్నాళ్ళ పాటు నిదరోయినా..
మనసై నీ ఒడిలోకి నేను చేరనా??

మల్లి విరజాజి పూలు నేడు విచ్చెనా??
తల్లో ఈనాడు వలపు పూలు పూసెనా??

నన్నే ఇన్నాళ్ళు నే మరిచిపోయినా..
నన్నే ఇన్నాళ్ళు నే మరిచిపోయినా..
మళ్ళీ నీకోసమే మేలుకున్నా..

హహహ్.. హహహ్..

ప్రతిరేయీ రావాలా..ఆ ఆ ఆ
తొలిరేయీ కావాలా.. ఆ ఆ ఆ
అలిగేటి పడకింట అల్లుకున్న వెన్నెలంత..
మనమీద వాలాలా?? మల్లెలై పోవాలా??
మనమీద వాలాలా?? మల్లెలై పోవాలా??